ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోండి

కడప నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగర ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిలిచిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు అధికారులకు ఆదేశించారు కడప నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ మార్నింగ్ విజిట్ లో భాగంగా 23, 26, 27 డివిజన్లలో ఆల్మసపేట జంక్షన్, మార్కెట్ యార్డ్ జంక్షన్, గౌస్ నగర్ పరిసర ప్రాంతాల్లో డ్రైన్స్, రోడ్స్‌ను పరిశీలించారు. ఆల్మాస్ పేట లో జంక్షన్ కాంట్రాక్టర్‌తో మాట్లాడి, పనులను చివరి దశలో పూర్తిచేయాలని సూచనలు ఇచ్చారు. జంక్షన్‌లో లైటింగ్ ఏర్పాటుపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. మార్కెట్ యార్డ్ జంక్షన్ పనులను వెంటనే ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ మరియు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు సూచనలు ఇచ్చారు. కోటిరెడ్డి జంక్షన్ వద్ద కమిషనర్ సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి ఫ్రెంచ్ ఏర్పాటుపై చర్చించి, స్ట్రామ్ వాటర్ డ్రైన్ లో వర్షపు నీరు కలిసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డ్రైన్స్ పరిశీలన సమయంలో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల కుండ ఉండకుండా డ్రైన్స్ మెరుగుపరచాలని శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కే రాకేష్ చంద్రం సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 01, సెప్టెంబరు - 2024 8 పేజీలు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ శివశంకర్, లోతేటి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకటో తేదీకు ఒక రోజు ముందుగానే శనివారం ఉదయం 5.30 గంటలకే స్థానిక నాగరాజుపేట 23వ వార్డులోని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా, సకాలంలో అందుతున్నాయా? సచివాలయంలో సేవలు అందిస్తున్నారా? మీ ఆరోగ్యం బాగుందా ? ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సక్రమంగా వైద్యాన్ని అందిస్తున్నారా ..అని లబ్ధిదారులను కలెక్టర్ ఆరా తీశారు. ఇందుకు లబ్ధిదారులు స్పందిస్తూ.. అధికారులు పథకాల లబ్ధిని అందిసున్నారని, సచివాలయం ద్వారా సేవలు, ఆసుపత్రిలో వైద్యం బాగా అందుతుందని కలెక్టర్‌తో అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్, లోతేటి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందనే భరోసాను ఇస్తూ..బండి జయలక్ష్మి, షేక్ జిలానీ, సయ్యద్ ఖుర్షీద్ తదితర లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 4 వేల రూపాయల చొప్పున ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, మున్సిపల్ కమిషనర్ నందన్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రాకేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న రాయచోటి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

- ఆర్థిక సాయం చేసిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర-రాయచోటి : కోడూరు నియోజకవర్గానికి చెందిన ముగ్గురు మహిళలకు శనివారం సాయంత్రం ఆర్థిక సాయం చేసి మనవత్వాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చాటుకున్నారు. కోడూరు గ్రామపంచాయతీలో స్వీపర్గా పనిచేస్తున్న లక్ష్మీదేవి, ఓబులవారిపల్లి కి చెందిన కల్పన, చిట్వేలు మండలానికి చెందిన బొంతల కుమారిలు ఈనెల 23న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నమయ్య జిల్లా పర్యటనలో తమ సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. వీరి అర్జీల గురించి రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ స్వయంగా రాయచోటికి విచ్చేసి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. వీరి అర్జీలకు స్పందించిన జిల్లా కలెక్టర్ శనివారం సాయంత్రం, కలెక్టరేట్ నిధుల నుంచి ఆర్థిక సాయం అందించారు. కోడూరు గ్రామపంచాయతీలో స్వీపర్గా పనిచేస్తున్న లక్ష్మీదేవి, తన మనవరాలుకు లివర్ సమస్య కారణంగా ప్రతినెలా అధిక మొత్తంలో ఖర్చు వస్తోందన్నారు. ఆర్థిక సహాయం చేయవలసిందిగా విన్నవించుకోగా జిల్లా కలెక్టర్ ఆమెకు రూ.50,000 ఆర్థిక సాయం అందించారు. ఓబులవారిపల్లికి చెందిన కల్పన, తన తండ్రిని కోల్పోయానని ఆర్థిక సాయం చేయవల సిందిగా ఉపముఖ్యమంత్రికి విన్నవించుకోగా దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ ఆమెకు రూ.20,000 ఆర్థిక సాయం అందించారు. చిట్వేలు మండలానికి చెందిన బొంతల కుమారి తన కుమార్తెకు డయాబెటిస్ వ్యాధి కారణంగా ప్రతినెల అధిక మొత్తంలో ఖర్చు వస్తోందని ఆర్థిక సాయం చేయవలసిందిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని కోరగా దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ ఆమెకు రూ.20,000 ఆర్థిక సాయం అందించారు. ఈ చెక్కులను జిల్లా కలెక్టర్, కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చేతుల మీదుగా అర్జీదారులు అందుకున్నారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జిల్లా కలెక్టర్ చేసిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సాయం పొందిన అర్జీదారులు లక్ష్మీదేవి, కల్పన, బొంతల కుమారి తమకుచేసిన సహాయాన్ని మరిచిపోలేమని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిలకు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.కోటి విలువైన మద్యం బాటిళ్ల స్వాధీనం

మద్యం విక్రేతల అరెస్టు..డీఎస్పీ మురళీనాయక్ వెల్లడి

విశాలాంధ్ర-పులివెందుల: సులువుగా డబ్బు సంపాదించుకోవాలన్న వారి దురాశలు ఆవిరవడమే కాకుండా చివరకు కటకటపాలయ్యారు. అక్రమంగా మద్యం వ్యాపారం చేయాలనుకున్న వారి ఎత్తుగడలను పోలీసులు చిత్తుచేశారు. అందరి కళ్లుగప్పి చాటుమాటు వ్యవహారం సాగించాలన్న వారి ప్రయత్నాలను పోలీసులు తిప్పికొట్టారు. చట్టాన్ని వ్యతిరేకించి ఎక్కడికి పోలేరన్న నిజాన్ని పోలీసులు నిరూపించారు. గోవా నుంచి వైఎస్సార్ జిల్లాకు మద్యం బాటిళ్లను అక్రమంగా తరలించాలనుకున్న విక్రేతలను శనివారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 13వేల వివిధ రకాల మద్యం బాటిళ్లను స్వాధీన పచుకున్నారు. ఎక్సైజ్‌పోలీసుల అంచనా ప్రకారం వాటి విలువ కోటి రూపాయలు ఉండవచ్చని అంచనా వేశారు. మద్యం రవాణాకు వినియోగించిన ఐచర్‌తో పాటు స్కార్పియో వాహనాన్ని సీజ్ చేశారు. ఈ విషయాన్ని పులివెందులలో శనివారం డిఎస్పీ మురళీనాయక్ మీడియాకు వెల్లడించారు. ప్రొద్దుటూరుకు చెందిన చెవికల జనార్దన్‌రెడ్డి, ముద్దనూరుకు చెందిన గంగవరం నీలకంఠారెడ్డి, పులివెందుల పట్టణం నగరిగుట్టకు చెందిన దిద్దెకుంట చంద్రశేఖర్‌రెడ్డి అలియాస్ పెద్దసోమప్పగారి చంద్రశేఖర్‌రెడ్డి, తమిళనాడుకు చెందిన భరత్ బాలకృష్ణ, సాల్మన్‌రాజు, నాగరాజు, పులివెందులకు చెందిన మరో వ్యక్తి భాస్కర్‌రెడ్డిలువాహన డ్రైవర్ మురేష్ మరికొంత మంది కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరందరూ

హోరాహోరీగా టార్గెట్ బాల్ సౌత్ జోన్ సీనియర్ పోటీలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి కేంద్రం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ సర్కిల్ నందు గల క్రీడామైదానం లో సౌత్ జోన్ టార్గెట్ బాల్ సీనియర్ పోటీలు హెూరాహెూరీగా జరుగుతున్న ట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ చంద్రశేఖర్ ఒక ప్రకటన లో తెలిపారు. పోటీలు లీగ్ %ఎబఎ% నాకౌట్ లో జరుగునని వారు తెలిపారు. నేడు జరిగిన పోటీలలో మహిళల విభాగంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో తమిళనాడు గెలుపొందినట్లు, పురుషుల విభాగంలో ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో తమిళనాడు, అదేవిధంగా పురుషుల విభాగంలో తమిళనాడు, పాండిచ్చేరి మధ్య జరిగిన మ్యాచ్ లో తమిళనాడు జట్టు విజయం సాధించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలిమాబాద్ ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయులు జాబీర్, గుంటిమడుగు మండలం టీడీపీ నాయకులు నాగార్జున రెడ్డి, బొట్లచేరువు మండల టీడీపీ యువ నాయకులు వేణు, కడప జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ అరుణమ్మ, కడప జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ సభ్యులు ప్రవీణ్ కిరణ్, నిత్యప్రభాకర్, సుబ్బయ్య, బాలయ్య , అన్నమయ్య జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ సభ్యులు వీరాంజనేయులు, రెడ్డెయ్య, నరసరాజు, ఆంజనేయులు , గోపాల్ ,నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

జోన్-4 పరిధిలో వివిధ క్యాడర్లకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర -కడప : జోన్-4 పరిధిలో పిహెచ్ ఎన్, ఎంపిహెచ్ ఎస్ ఉద్యోగాలకు శనివారం కౌన్సిలింగ్ జరిగిందని ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసులు తెలిపారు .వారు విశాలాంధ్రతో మాట్లాడుతూ కడప నగరంలోని పాత రిమ్స్ నందు 4 మంది మల్టిపర్పస్ హెల్త్ సూపర్ వైసర్లు ఫిమేల్ (ఎంపి హెచ్ ఎస్ .ఎఫ్)లు కౌన్సెలింగ్ లో పాల్గొని 3 మంది పబ్లిక్ హెల్త్ నర్సులు ఎన్టీ (పిహెచ్ ఎన్)లుగా పదోన్నతి పొందారన్నారు.మరియు మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు ఫీమేల్ 17మంది (ఎంపిహెచ్ ఏ)ఎఫ్ కౌన్సెలింగ్ లో పాల్గొని మల్టిపర్పస్ హెల్త్ సూపర్ వైసర్లు ఫిమేల్ (ఎంపి హెచ్ ఎస్ ఎఫ్)లుగా పదోన్నతి పొంది ఆర్డర్ కాపీలు తీసుకొన్నారు.ఈ కౌన్సెలింగ్ లో వివిధ క్యాటగిరీలకు రోస్టర్ ప్రకారం శనివారం కౌన్సిలింగ్ నిర్వహించి ఆర్డర్ కాపిలిచ్చారన్నారు. రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసులు మొదటగా గ్రీవెన్సిస్ కి ప్రాధాన్యత ఇచ్చి కౌన్సెలింగ్ మొదలు పెట్టారు. ఈ కౌన్సెలింగ్ లో ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా సమర్ధవంతంగా కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ రీజినల్ పరిధిలో కడప, అన్నమయ్య, కర్నూలు,చిత్తూరు, తిరుపతి, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం,ఆఫీస్ సూపరింటెండెంట్ వెంకట సుబ్బమ్మ,సీనియర్ అసిస్టెంట్లు,వనిష,రవికుమార్,ఆర్డీ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.కోటి విలువైన మద్యం బాటిళ్ల స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

కలిసి గోవా నుంచి మద్యం బాటిళ్లను కొనుగోలు చేశారు. వీటిని కడప జిల్లాలలో విక్రయించాలన్నది వారి ప్రయత్నం. అయితే అదే సమయంలో రాబడిన సమాచారం మేరకు పులివెందుల ప్రాంత పరిధిలోని రాయలాపురం-తుమ్మలపల్లి గ్రామాల మధ్య తనిఖీ చేస్తుండగా అక్కడికి ఓ వాహనం వచ్చింది. ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో మద్యం బాటిళ్లు కనిపించాయి. ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తుండటంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 9మందిలో శనివారం 6మండిని అరెస్టు చేసి పులివెందుల కోర్టులో హాజరు పరచినట్లు డీఎస్పీ వెల్లడించారు. పట్టుబడిని మద్యం గోవా, మహారాష్ట్ర రాష్ట్రాలల్లో తయారు చేసినట్లు తాము గుర్తించామని తెలిపారు. సమావేశంలో సీఐ జీవన్‌గంగనాధ్‌బాబు, ఎస్ఐ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన జయరామిరెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందులలో సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన పదవీ విరమణ పొందిన జయరామి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నాగరాజు మరోక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ హరిషేవియా నాయక్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర యూనియన్ నాయకులు, విద్యుద్ ఉద్యోగస్థులు బంధు మిత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జయరామిరెడ్డి సేవలను ప్రశంసించారు. పులివెందుల ప్రాంతానికి ఆయన అందించిన విశిష్ట సేవలను ప్రజలు మరువలేరన్నారు. ఆయన శేష జీవితం సుఖవంతంగా సాగిపోయాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభోత్సవంలో ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:పట్టణంలోని కొత్తపేట రామాలయం దగ్గర ఏర్పాటు చేసిన చాయ్ దునియా మరియు ప్రిన్స్ ప్యూర్ గోబీ టిఫన్ సెంటర్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. హొటల్ యజమాని పాటుకూరి మధు బాబు సోదరుల ఆహ్వానం మేరకు శనివారం ప్రసాద్ బాబు అక్కడకు వెళ్లి ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ హొటల్ కు వచ్చే వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని యజమానికి తెలియజేశారు. నాణ్యతతో పాటు శుభ్రతను కూడా పాటించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. నాణ్యత పాటించినప్పుడే గుర్తింపుతో పాటు వ్యాపార రంగంలో రాణించడానికి అవకాశం వుందన్నారు.

వేణుగోపాలస్వామి, సత్యభామ, రుక్మిణిల కల్యాణం కమనీయం

పట్టు వస్త్రాలు సమర్పించిన ధర్మకర్త నందగోపాల్ రెడ్డి

కళ్యాణాన్ని వీక్షించి పులకించిన భక్తజనం

విశాలాంధ్ర-అట్లూరు : శ్రావణమాసం నాలుగవ చివరి శనివారం శ్రీ కొండ గోపాల స్వామి వారి ఆలయంలో శనివారం ఉదయం శ్రీ వేణుగోపాలస్వామి, సత్యభామ, రుక్మిణిల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. పేద పండితులు రమేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, సురేష్ శర్మ పండితులు మంత్రో చరణం మధ్య కళ్యాణం తంతును ప్రారంభించారు. దేవాలయ ధర్మకర్త తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అనంతరం పొన్నవోలు సాంబశివారెడ్డి సతీమణి సులోచన, బోవిల్ల సునీల్ కుమార్ రెడ్డి సతీమణి పద్మావతి, బోవిల్ల.జై కృష్ణారెడ్డి, పాలకొండు.రాజ గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య మంగళ వాయిద్యాల నడుమ కన్నులపండుగ గా నిర్వహించారు. కల్యాణోత్సవ కార్యక్రమానికి విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తాదులందరికి ధర్మకర్త సహకారంతో ఒక్కో మహిళా భక్తురాలకు రెండు ముత్యాల తలంబ్రాలు అందించడంతోపాటు, అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే స్వామివారి ని దర్శించు కునేందుకు వచ్చిన భక్తులందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు. ధర్మకర్త నందగోపాల్ రెడ్డి , అమర్ నాథ్ రెడ్డిలు శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రావణమాస వేడుకలను పురస్కరించుకొని శ్రీ కొండ గోపాల స్వామి దేవాలయంలో భక్తాదులందరూ కలిసి,మెలిసి స్వామివారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం సంతోషకరమ న్నారు. స్వామి వారి కళ్యాణం నిర్వహించడం వల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటూ సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు అభివృద్ధి చెందడంతో పాటు స్వామి అనుగ్రహం కలిగి ఆయురారోగ్యాలతో ఉంటారన్నారు. స్వామివారి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళ్యాణోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అట్లూరు ఎస్సై రామకృష్ణ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

శ్రీవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం పంచాయతీలో వెలసిన శ్రీవారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శనివారం పురస్కరించుకుని స్వామివారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాగవత పండితులు భాగవత పఠనం చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఏడాది పొడవునా సకల శుభాలు కలగాలని, ఆపదల నుంచి గట్టెక్కించాలని భక్తులు శ్రీవారిని వేడుకున్నారు.

శివాలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రానికి సమీపంలోని శివాలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. శనివారం శని త్రయోదశి సందర్భంగా శివునికి, అలాగే నాగ పడిగలకు ప్రత్యేకంగా అలంకరించి భక్తులు తైలాభిషేకం, పూజలు నిర్వహించారు. తైలాభిషేకం నిర్వహించడం వల్లన శని దోషాలు తోలుగుతాయని భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

బిజెపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షునిగా సుమన్ కుమార్

విశాలాంధ్ర-వేంపల్లి: భారతీయ జనతా పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షునిగా వేంపల్లి కి దొంతు సుమన్ కుమార్ ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషన్ రెడ్డి నియామక పత్రం ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ ని సంస్థాగతంగా బలోపేతం చేయాలని అన్నారు. సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. 2014లొ భాజపా కు 11కొట్ల మంది సభ్యత్వాలు నమోదు చేసి ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ గా ఆవిర్భవించిందని అన్నారు .ఎటువంటి అవినీతి లేకుండా ప్రజా హితంగా పాలించడంతో తిరిగి ప్రజలు మూడోసారి అధికారం కట్టబెట్టారన్నారు. ప్రస్తుతం 18 కోట్ల మంది భారతీయులు భాజపాలో సభ్యత్వం కలిగి ఉన్నారని తెలిపారు. దొంతు సుమన్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికోసం సాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.నా నియామకానికి కృషి చేసిన భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా లకు ధన్యవాదాలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల శాఖ అధ్యక్షుడు గాడి భాస్కర్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ అమలుకై నేడు కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శనలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సిపిఎస్‌కు వ్యతిరేకంగా పాత పెన్షన్ విధానం కావాలని అన్ని జిల్లా కలెక్టరేట్ వద్ద ఆదివారం ఉదయం 10-00 గంటలకు నిరసన ప్రదర్శన ఉంటాయని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు అన్నారు. శనివారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో సిపిఎస్ (కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్)ను 1 సెప్టెంబర్ 2004 నుంచి అమలుపరిచారని ఇది ఉద్యోగ ఉపాధ్యాయులకు జీవితాలకు వ్యతిరేకమైన దినమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం సిపిఎస్ స్థానంలో జిపిఎస్ ను తీసుకురావడం జరిగిందని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ జిపిఎస్ పేరునే మార్చి యుపిఎస్ పేరుతో కొత్త విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ వారి జీతం నుంచి ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఉండేటువంటి పాత పెన్షన్ విధానాన్ని కోరుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఉద్యోగుల జీతం నుంచి కాంట్రిబ్యూషన్ అయ్యేటువంటి సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పెన్షన్ విధానాలను అమలు చేయడం సమంజసం కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబరు1 నుండి సిపిఎస్ అమలైన రోజుకు వ్యతిరేకంగా నేడు ఉదయం 10:00 గంటలకు కలెక్టరేట్ కార్యాలయాల వద్ద సిపిఎస్ కు వ్యతిరేకంగా పాత పెన్షన్ విధానాము కావాలని నిరసన ప్రదర్శన జరుగుతాయని ఎక్కువ మొత్తంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామచంద్ర, జిల్లా కార్యదర్శులు బి చంద్రశేఖర్, ఆర్ శ్రీరాములు మరియు తదితరులు హాజరయ్యారు.

ఎన్డీఏ ప్రభుత్వ సుపరిపాలనకు నిదర్శనం

పెన్షన్లు పంపిణీ :పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: రాజం పేట మండలం కూచివారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ధనాసపల్లి, అహమ్మద్ నగర్, వైబియన్ పల్లి, గాంధీనగర్‌లో ఇంటింటికి వెళ్లి సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను ఒకరోజు ముందే శనివారం పంపిణీ చేసినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31 వ తారీఖున పెన్షన్ పంపిణీ చేయడం ఎందుకంటే ఒకటో తారీకు ఆదివారం కనుక అవ్వ తాతలు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం జరిగిందని ఇది రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మంచి చక్కటి సుపరిపాలనతో ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాసినేని వెంకటేశ్వర నాయుడు వాణిజ్య సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ముళ్ళగూరి సుబ్రహ్మణ్యం నాయుడు ఎంపీటీసీ కేశవులు స్థానిక సచివాలయ ఉద్యోగులు అనుదీప్ ప్రవల్లిక లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా పని చేయాలి : మూతవల్లి అసోసియేషన్ ప్రెసిడెంట్ కె ఎం షకీల్ షఫీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వక్ఫ్ ఆస్తులను కాపాడుకునేందుకు రాజకీయాలకతీతంగా పనిచేయాలని రాష్ట్ర మూతవల్లి అసోసియేషన్ ప్రెసిడెంట్ కె ఎం షకీల్ షఫీ అన్నారు. ఆదివారం కడప నగరంలోని మానస ఇన్ హోటల్లో ఏర్పాటుచేసిన ముతవల్లి ల మేనేజింగ్ కమిటీల చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గతంలో దేవాలయాలు చర్చిలు మసీదులు రాజకీయాల కతీతంగా ఉండేవని అన్నారు. ప్రస్తుతం రాజకీయ జండాను పులుముకొని వక్ఫ్ భూములను కాపాడుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న చట్టాలనే అమలు చేయలేక పోతున్నాం మళ్ళీ కొత్త చట్టాలు తీసుకొస్తున్నాం అంటున్నారు వీటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇటువంటి సమస్యలను పరిష్కరించేందుకు మనమందరం సమావేశమయ్యామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉభయదుల్లా సాహెబ్, కడప ఉమ్మడి జిల్లాలు మసీదు కమిటీ ప్రెసిడెంట్స్ మరియు దర్గా ముతవల్లిలు తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలని నేటి 1 నుండి సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర - బద్వేలు : నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలి అని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుండి 6 వరకు సిపిఐ. దేశవ్యాప్త ఆందోళన జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బాలు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయి. బియ్యం, పప్పులు, చింతపండు వంటి నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఏం కొనేట్టు లేదు. ఏం తినేట్టు లేదు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం పంపిణీతో సరిపెట్టేస్తున్నారు. 2014 ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు 10 ఏళ్లు దాటినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు.

ఆహార భద్రతా చట్టం పకడ్బందీ అమలు, ధరల స్థిరీకరణ నిధి, రైతుల పంటలకు గిట్టుబాటు ధర వంటి హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సెప్టెంబర్ 1నుండి ప్రజాందోళనలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు పి.వెంకటరమణ పట్టణ నాయకులు. సుబ్బరాయుడు. రమణయ్య ఏసన్న. చెన్నయ్య ఏఐవైఎఫ్ నాయకులు అనిల్. మధు. మల్లేష్. వెంకటేష్ మహిళా సంఘం ఏరియా అధ్యక్షులు విజయమ్మ. ఏఐటీయూసీ నాయకులు రవీంద్ర. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి నష్టం జరగకుండా చూసుకోవాలి :ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత రెండు రోజులుగా నగరంలో కురుస్తున్న వర్షానికి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కడప శాసనసభ్యురాలు ఆర్.మాధవి కార్పొరేషన్ ,విద్యుత్ అధికారులకు ఆదేశిలిచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి అని ఒక కడప శాసనసభ్యురాలు ఆర్ మాధవి ప్రకటనలో తెలిపారు. అత్యవసరం అయితే తప్పఎవరూ బయటకు రావొద్దు. కడప నగరంలోని అన్ని ప్రాంతాల్లో రోడ్డు,రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పలు చోట్ల విష జ్వరాలు ప్రబలిన నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది అలర్ట్ గా ఉండాలని. నగరంలోని పారిశుద్ధ కార్యక్రమాలు వేగవంతం చేయాలని ఆదేశించారు.

నా భూమి నాకు ఇప్పించండి..రైతు పుష్పరాజ్

విశాలాంధ్ర - కమలాపురం : నా భూమి నాకు ఇప్పించం- రెండేళ్లుగా తిరుగుతున్నా రెవిన్యూ శాఖ పట్టించుకోలేద- బాధిత రైతు పుష్పరాజ్ ఆవేదన వీళ్ళ బుచ్చారు.శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కమలాపురం గ్రామ రెవిన్యూ పొలంలో సర్వే నెంబర్ 815/1బి లోని తనకు చెందిన 0.56 విస్తీర్ణం గల పొలాన్ని బాలచంద్రారెడ్డి అతని మేనల్లుడు కబ్జా చేశారని ఆరోపిస్తున్న బాధిత రైతు పుష్పరాజ్. గత రెండు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఆర్డీఓ, తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కారం కాలేదంటూ ఆవేదన చెందారు. ఇకనైనా అధికారులు స్పందించి భూమి నాకు ఇప్పించాలని కోరారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం: డీఎస్పీ

విశాలాంధ్ర-పులివెందుల: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని డీఎస్పీ మురళీనాయక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తాము ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ హెచ్చరిక ప్రజలు, అన్ని రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలకు వర్తిస్తుందన్నారు. పులివెందుల నియోజక వర్గ పరిధిలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే మరి ఏ ఇతర చట్ట వ్యతిరేక చర్యలు నివారించటలో భాగంగా ముందు జాగ్రత్త చర్యగాసెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని వెల్లడించారు. ఎటువంటి సభలు, సమావేశాలు గాని, ర్యాలీలు లేదా ధర్నాలు మరి ఏ ఇతర అనధికార మీటింగులను అనుమతులు లేకుండా నిర్వహించరాదన్నారు. పోలీస్ నిబంధనలు ఉల్లంఘించే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా ముగిసిన దర్గా మాతాజీ ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠరావుపేట సమీపానగల దర్బార్ సాయి అనంత ఆశ్రమంలో కొలువైన శ్రీ సద్గురు సద్గురు దర్గా స్వామీజీ దర్గా మాతాజీ ఆరాధన ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి బెంగళూరు వేద పండితులచే గత రెండు రోజులుగా విశేషంగా జపాలు హోమాలు అభిషేకాలు భక్తులచే పలు కార్యక్రమాలు నిర్వహించారు అమ్మవారికి విశేషంగా అలంకరించారు. కుంకుమార్చనలు పూజలు చేశారు పలు రకాల కలిశాలు ఏర్పాటు చేసి విశేషంగా పూజలు నిర్వహించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు సాయంత్రం అమ్మవారి పల్లకి పూజ నిర్వహించారు.

ఒకరోజు ముందే తలుపుతట్టిన పింఛన్

విశాలాంధ్ర-పులివెందుల: సామాజిక భద్రతా పింఛన్ సొమ్ము ఒకరోజు ముందే తలుపు తట్టింది. సెప్టెంబరు ఒకటో తేదీ ఆదివారం కావడంతో శనివారం రోజే పింఛన్ వినియోగదారులకు అందజేశారు. యధావిధిగా ఉదయం 5 గంటలకే సచివాలయ ఉద్యోగులు పింఛన్ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తమ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు తాము అధికారంలోకి రాగానే పింఛన్ రూ.4వేలకు పెంచుతామన్నారు. సెప్టెంబరు ఒకటో తేదీ ఆదివారం కావడంతో ముందుగా అంటే శనివారం రోజు పింఛన్ సొమ్ము అందజేయడం హర్షణీయమన్నారు. దీంతో అవ్వాతాతల మోములో చిరునవ్వులు కనిపించాయన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయమని, అలాగే పేదరికం లేని సమాజం పునర్నిర్మాణమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.

ఎడ్యుకేషన్ డివిజన్ కార్యాలయాన్ని వినియోగంలోకి తేవాలి

విశాలాంధ్ర-రాజంపేట: ఎడ్యుకేషన్ డివిజన్ కార్యాలయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం యుటిఎఫ్ నాయకులు ఎడ్యుకేషన్ డివిజన్ కార్యాలయం వద్ద సమావేశమై మాట్లాడుతూ రాష్ట్రంలోని 53 ఎడ్యుకేషన్ డివిజన్ లను 74 డివిజన్లుగా మార్పు చేస్తూ విద్యా శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ డివిజన్ కేంద్రమైన రాజంపేట ను కూడా ఎడ్యుకేషన్ డివిజన్ గా పేర్కొంటూ 9 మండలాలను కలిపి ప్రకటించారన్నారు. అయితే ఏడాది గడిచినప్పటికీ డివిజన్ విద్యా శాఖ కార్యాలయం తలుపులు తెరుచుకోలేదన్నారు. ఉప విద్యా శాఖాధికారి గానీ, సిబ్బంది గానీ ఈ కార్యాలయంలో లేకపోవడం వల్ల డివిజన్ కేంద్రం ఏర్పాటు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మదనపల్లి ఉప విద్యా శాఖాధికారిని అదనపు బాధ్యతలతో రాజంపేట కు కేటాయించినట్లు సామాజిక మాధ్యమం ద్వారా సమాచారముందని తెలిపారు. నిరుపయోగంగా వున్న డీఆర్సి భవనాన్ని డివిజన్‌లోని ఉపాధ్యాయులకు సౌలభ్యం కలిగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు, జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, నాయకులు పాపయ్య, శ్రీనివాసులు, సాంబశివరావు, నరసింహ రావు, రఫీ, శివ కుమార్, వెంకట సుబ్బయ్య, విశ్వనాథ్, వేణుగోపాల్ , మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట శుభదాయకం - ఎంఈఓ



విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని గోపగుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించడం ఎంతో శుభదాయకమని ఎంఈఓ రామ కృష్ణుడు అన్నారు అదే గ్రామానికి చెందిన ఎల్ఐసి లో పనిచేస్తూ ఇటీవలే పదవి విరమణ పొందిన చెన్నాయుడు సరస్వతి దేవి విగ్రహాన్ని పాఠశాలకు వితరణ చేయడాన్ని అభినందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎండి ఇలియాజ్ అహ్మద్ ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు కలిసి విగ్రహ ప్రతిష్టకు కృషి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి బసయ్య బలరాం గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నెలలో రెండుసార్లు పెన్షన్ పంపిణీ

22వ డివిజన్ ఇంచార్జ్ పుట్టుబోయిన శ్రీనివాసులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వికలాంగులు వితంతులు ఒంటరి మహిళలు ఇలా పెన్షన్ పొందే ప్రతి ఒక్కరికి నెలలో రెండుసార్లు పెన్షన్ అందించడం సంతోషదగ్గ విషయమని 22 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పుట్టుబోయిన శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప పార్లమెంటు టిడిపి అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ శనివారం 22 వ డివిజన్ పరిధిలో తిరిగి పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాలకొండ దేవస్థానంలో అన్నప్రసాదం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పరిధిలోని పాలకొండ దేవస్థానంలో శ్రావణమాసం 4వ శనివారం శ్రీ లక్ష్మీ సమేత పాలకొండ రాయుడు స్వామి వార్ల దేవస్థానంలో అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశామని సానుపు రెడ్డి కృష్ణారెడ్డి భార్య రాజేశ్వరమ్మ కుమారుడు 12 వ డివిజన్ కార్పొరేటర్ సానుపు రెడ్డి శివకోటిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ శ్రావణ మాసంలో పాలకొండ దేవస్థానానికి భక్తులు వచ్చి వారి కోరికలను తీర్చుకుంటున్నారని జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులకు తమ వంతుగా వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాతో పాటు సహకరించిన నా కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు.

ప్రాణాలు పోయేవరకు ఆర్అండ్‌బి అధికారులు స్పందిస్తారా..?

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణంలోని స్టేట్ బ్యాంక్, అంబేద్కర్ సర్కిల్, కమ్మవారిపల్లె ప్రధాన రహదారుల్లో చిన్నపాటి వర్షం పడితే చాలు పెద్ద ఎత్తున గుంతలు పడి నీరు నిల్వ ఉన్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు డిమాండ్ చేశారు.. రోడ్లు గుంతలకు మరమ్మతులు చేపట్టకపోతే సీఎంచంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు కడప జిల్లా కో కన్వీనర్ పుల్లూరు ఖాజావలి, కన్వీనర్ నాగరాజు, కో కన్వీనర్ చాటకొండ సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా కోదండరామునికి స్వప్న తిరుమంజన సేవ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రి అయిన ఒంటిమిట్ట కోదండరామునికి స్వప్న తిరుమంజన సేవను శనివారం నంగా నిర్వహించారు.వేకువజామున నుంచి స్వామి వారికి కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించారు. పట్టువస్త్రాలు సమర్పించి శోభాయమానంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ కార్డులు, పెన్షన్లు,ఇంటి స్థలాలు మంజూరు చేయాలి-సిపిఐ

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: పేద బడుగు వర్గాల అర్హులైన వారికి రేషన్ కార్డులు పెన్షన్లు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ డిమాండ్ చేశారు. శనివారం చిట్వేల్ మండల కేంద్రంలోని వికలాంగుల కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి కేశం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రధాని దామోదర దాస్ నరేంద్ర మోడీ 2014 లో గద్దెనెక్కినప్పుడు రూ 400 ఉన్న గ్యాస్ 950 కు, రూ 60 ఉన్న పెట్రోల్ డీజిల్ 110,100 కు చేరిందన్నారు.ప్రజా సమస్యలు పరిష్కారం కోసం సెప్టెంబర్ 1 నుండి 6 వరకు నియోజ కవర్గ అసెంబ్లీ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమా వేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, కార్యవర్గ సభ్యులు సి రవి, నాగార్జున, మహేష్, కౌన్సిల్ సభ్యులు రామయ్య, ఈశ్వరయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేట నందు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్ పై మూడు రోజులపాటు వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రైనర్స్, స్మైడ్ టెక్నాలజీస్ నుంచి స్నేహలతా రెడ్డి, దినేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డేటా సైన్స్, మిషన్ లర్నింగ్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రస్తుత తరణంలో ఎలా అభివృద్ధి చెందుతుందో క్లుప్తంగా వివరించారు. ఈ సదస్సులో వ్యవసాయంలో మొక్కల ఆరోగ్యం, వాతావరణం, డిజిటల్ సమాచారం నిర్వహణ, బ్యాంకింగ్ అప్లికేషన్, డేటా స్టోరేజ్ వంటి అనువర్తనాలు ద్వారా ఎలా అభివృద్ధి చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఏఐడీఎస్ హెచ్ఓడీ డాక్టర్ పి పణీంద్ర కుమార్ రెడ్డి, కో-ఆర్డినేటర్ బి వెంకటేశు గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ భౌతికకాయానికి నివాళులు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: మండల పరిధిలోని యండపల్లి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి భౌతికకాయానికి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం అక్కడకు వెళ్లి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రసాద్ బాబు మాట్లాడుతూ నరసింహా రెడ్డి వ్యక్తిగతంగా మంచి స్వభావం వున్న వ్యక్తి అని, ఆయన అందరితో కలుపుగోలుగా మాట్లాడుతూ మంచి వ్యక్తిగా గుర్తింపు వుందన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు.

పదోన్నతులు లేకుండా పని సర్దుబాట .?

జి.ఓ నం 84 రద్దు చెయ్యాలి.. ఎస్టియు డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం పురపాలక ఉపాధ్యాయులకు కొన్ని సంవత్సరాలుగా పదోన్నతులు బదిలీలు చేపట్టకుండా కేవలం పని సర్దుబాటు చేయటం పురపాలకు ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందనీ రాష్ట్ర పురపాలక కన్వీనర్ మరియు జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ బాషా డిమాండ్ చేశారు. స్థానిక వివిఆర్ ఎస్టివి భవన్లో మున్సిపల్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే మున్సిపల్ పాఠశాలలో పదోన్నతులు చేపట్టాలని, మున్సిపల్ పాఠశాలకు గుదిబండగా గత ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 84 తో పురపాలక ఉపాధ్యాయులు తీవ్ర కష్టాలను నష్టాలను అనుభవిస్తున్నారని పీఎఫ్ లేక, కంపాస్మెంట్ అపాయింట్మెంట్లు లేక సర్వీసు నిబంధనలు లేక, నూతన ఉపాధ్యాయుల పోస్టులు మంజూరు కాకుండా దశాబ్దలకాలంగా ప్రధానోపాధ్యాయ పోస్టులు లేక, ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిష్కరించాలని కోరారు. అర్బన్ ఎంఈఓ పోస్టులు లేనందున మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల్లో ఇబ్బందులు పడుతున్నారని వీటి అన్నింటి పైన ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ఉత్తరువు 84 న ర ద్దు చేయాలని కోరారు. భార్యాభర్తల బదిలీలు లేక అంతర్ జిల్లాలలో అలాగే వివిధ

మున్సిపాలిటీలలో పనిచేస్తూ పురపాల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ ఉత్తర్వుతో పురపాలక సంస్థలు కూడా బోధ నేత ర సిబ్బందిని కేటాయించడం లేదని ఉన్నత పాఠశాలలకు దీని మూలంగా చాలా ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. పని సర్దుబాటు మూలంగా పదోన్నతుల ఖాళీలను భర్తీ చేయడం ద్వారా ఆర్థిక నష్టం కలుగుతుందని వెంటనే పురపాలక ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా మునిసిపల్ కన్వీనర్ వై. అనిల్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మహబూబ్ బాష,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బాబు పద్మాకర్,కడప రీజినల్ కన్వీనర్ అబ్దుల్ వాజిద్, కడప నగర అధ్యక్షుడు సాదిక్ అలీ,ప్రధాన కార్యదర్శి టీ.సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

మానవ జీవితానికి పర్యావరణం కీలకం

విశాలాంధ్ర-వేముల : డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ప్లాటినం జూబ్లీ వేడుకల కింద యుసిఐఎల్ తుమ్మలపల్లెలోని పర్యావరణం, భద్రత విభాగం నిర్వహించిన అతిథి ఉపన్యాసం. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొ. ఎ. మధుసూదన్ రెడ్డికి ఎల్.రాజేష్, అడి.ఎస్.పి.(పర్యావరణ) బొక్ అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమన్ సర్కార్, హెచ్ఓడి కిషోర్ భగత్ డిఎఇ, యుసిఐఎల్ అనేక విజయాల గురించి వివరించారు. విపిన్ కుమార్ శర్మ, అదనపు సూపరింటెండెంట్ (మిల్లు) పరిచయ ప్రసంగం,ఎన్.వి రాజేష్ ముఖ్య అతిథిగా పరిచయం అయ్యారు. మైనింగ్ యొక్క వివిధ భద్రత, సాంకేతిక అంశాలను సూచించింది. డా. మధుసూధన పి.హెచ్.డి. అనంతపురంలోని యూనివర్సిటీ నుండి, ప్రస్తుతం కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు. పరిశ్రమ, విద్యావేత్తలతో సహా అతని విస్తృతమైన కెరీర్ రెండు దశాబ్దాలుగా విస్తరించింది. డాక్టర్ మధుసూధన పర్యావరణ సాంకేతికత కింద భారతదేశంలోని తూర్పు కనుమలలో స్థానిక, అంతరించిపోతున్న మరియు ప్రమాదంలో ఉన్న మొక్కలను ఎక్సిటు కన్జర్వేషన్, ప్రచారంపై దృష్టి సారించారు. సుమన్ సర్కార్, (మిల్)/ ముఖ్య అతిథిని శాలువాతో సత్కరించారు మరియు (గని) కిషోర్ భగత్ డీఏఇ ప్లాటినం జూబ్లీ మెమెంటోతో సత్కరించారు. అమ్జద్ అలీ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ ఈ కార్యక్రమంలో సభాశివ, బి.తారకేశ్వరరావు, బి.నవీన్కుమార్రెడ్డి, చక్రపాణి, గని, మిల్లు, ఎస్పిఎఫ్, ఎస్ఎంఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

అభిలాష్ నేత్ర వైద్యశాల మల్టీ స్పెషాలిటీ ఐ కేర్ సెంటర్ ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఎస్బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు, కంటి వైద్య శాల ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎస్పీ సురేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ రవి కళ్యాణ్ మాట్లాడుతూ కడప బెస్ట్ హెల్త్ కేర్ మేనేజర్ హరిప్రసాద్, మైదుకూరు నియోజకవర్గం స్థాయిలో ఉండే బెస్ట్ హెల్త్ కేర్ అసిస్టెంట్ మేనేజర్ రవి, నరసింహ ఆధ్వర్యంలో హెల్త్ కేర్ మీ పొదుపు అంటూ విద్యార్థులు ఆరోగ్య కార్డు ఆరోగ్యకరమైన విద్యార్థిగా ఉండాలంటూ 250 రూపాయలతో బెస్ట్ హెల్త్ కేర్ కార్డు పొందండి అతి తక్కువ రాయితీతో రాష్ట్ర స్థాయిలో ఉన్న హాస్పిటల్లో ఎక్కడైనా విద్యార్థులు హెల్త్ కేర్ కార్డు ద్వారా ఉచిత డాక్టర్ సంప్రదింపులు తగ్గింపు వైద్యులు సందర్శనలు ల్యాబ్ పరీక్ష పై 50 శాతం వరకు తగ్గింపు వైడ్ రేంజ్ నెట్వర్క్ పొందవచ్చునని ఈ సదా అవకాశాన్ని హెల్త్ కేర్ కార్డు విద్యార్థి ఆరోగ్య కార్డును పొందడం వల్ల విద్యార్థులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఇందులో భాగంగా బాలశివ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో మరియు హెల్త్ కేర్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ కె హరికృష్ణ ఫెలోషిప్ ఇన్ ఫేషియల్ కాస్మోటిక్ అండ్ క్లినికల్ కాస్మోటాలజీ స్కిన్ హెయిర్ ఫేషియల్ కాస్మోటాలజిస్ట్, డాక్టర్ ఎస్బి ఇంద్రజ కాస్మోటిక్ డెంటల్ సర్జన్ మైదుకూరు బద్వేల్ రోడ్డు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని, అభిలాష్ నేత్ర వైద్యశాల సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ సెంటర్ డాక్టర్ ఎస్ గురుమూర్తి కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ గురు అభిలాష్ గాంధీ రోడ్డు ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విద్యార్థులకు మెడి కల్ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, వేణుగోపాల్, నాయక్, విజయ్,శేఖర్, మహబూబ్ బాషా,గంగులయ్య ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

పెన్షన్లు పేదలకు వరం - రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరమని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం రాజంపేట నియోజకవర్గ కేంద్రంలోని రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల్లో అట్టహాసంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆయన స్ఫూర్తితో రాజంపేట నియోజకవర్గ కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా బాటలు వేసేందుకు నిరంతరం పని చేస్తామన్నారు. ఈ పెన్షన్ల కార్యక్రమంలో భాగంగానే ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఈఓఆర్డి శివప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాణి,పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు ఆర్.సతీష్ కుమార్ రాజు,మలిసెట్టి సుబ్బరాయుడు,కర్ణాటకం చెంగల్ రాయుడు,సాలువ కొండయ్య, సుబ్రహ్మణ్యం రాజు, పెంచల్ రాజు, కృష్ణంరాజు, వేల్పుల బాల, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేయడం భగవంతుని సేవతో సమానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నదానం చేయడం వలన భగవంతునికి సేవ చేసిన దానితో సమానం అని రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రావణమాసం నాల్గవ శనివారం పురస్కరించుకొని రాయచోటీ పట్టణంలోని గాలివీడు రోడ్డు మార్గం గ్రూప్ థియేటర్ సమీపంలో మాండవ్యవనది ఒడ్డున వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో డిష్ మెకానిక్ గురవయ్య ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతు పవిత్రమైన శ్రావణ మాసంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. నిత్యం భగవంతున్ని స్మరించడం, పూజించడం అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవికుమార్, మందపాటి కిషోర్ ,మాజీ కౌన్సిలర్ సహాదేవా,బండకింద మనోహర్ , ముని,తదితరులు పాల్గొన్నారు

వృద్ధ గిరిజనులకు సొంత నగదు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ప్రభుత్వ ఫించన్ నోచుకోని గిరిజన వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు రెండు రోజుల ముందు నుంచే తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట ఇంఛార్జి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు తన సొంత డబ్బులు ఒక్కోక్కరికి రూ 1000 చొప్పున అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.శనివారం వర్షాన్ని కూడ లెక్కచేయకుండా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి గిరిజనులకు నగదు అందజేసి ఆదుకున్నారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ అర్హులైన గిరిజనులకు ప్రభుత్వం నుంచి ఫించన్ మంజూరు అయ్యేవరకు తన డబ్బు అందజేస్తానన్నారు. చాలా కాలంగా అర్హులైన గిరిజనులకు నగదు అందిస్తూ వస్తున్నానన్నారు. నియోజకవర్గంలో 110 గిరిజన కాలనీలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో యర్రగుండ్ల నీలకంఠయ్య, సాలాపక్షి చంద్రశేఖర్, ఎస్వీ గోపాల్,బల్లేపల్లి భాస్కర, నాగినేని వెంకట రమణ, నార్జాల హేమరాజ్,బత్తిన ఆనంద్ యాదవ్, పోతురాజు నవీన్,లాల్ భాష ,పోతురాజు సుమన్, జ్యోతి కాలనీ ధనంజయనాయుడు, లక్ష్మిప్రసాద్, బత్యాల అబిమానులు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

కొండ గోపాల స్వామి భక్తులకు అన్నదానం

వైసీపీ మండల నాయకుడు దున్నుతల రాజ గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు: శ్రావణ మాసంలో భాగంగా ఆఖరి 4 వ శనివారం శ్రీ కొండ గోపాల స్వామి భక్తులకు అన్నదానం చేయడం జరుగిందని ఎన్నారై మండల వైసిపి నాయకుడు దున్నుతుల బాలకృష్ణారెడ్డి బ్రదర్ రాజ గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం ఆఖరి 4 వ శనివారం కాలినడకన వచ్చే భక్తులకు కొండ గోపాల స్వామి మోర కింద అన్నదాన కార్యక్రమం నిర్వహించామని స్వామి భక్తులకు అన్న ప్రసాదమును అందించడం జరిగిందని చెప్పారు .అన్నదానం పుణ్య కార్యమన్నారు . శ్రావణమాసం నాలుగు వారాలు సుమారు 7000 మందికి స్వామివారి భక్తులకు అన్నదానం నిర్వహించామన్నారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెడితే దేవుని ఆశీస్సులు మెండుగా ఉంటాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి మానవ త్వం తో సాటి మనిషిని ఆదుకోవాలని హితవు పలికారు . ఈ కార్యక్రమం లో పల్లెం వెంకట నర్సారెడ్డి, బోవిల్లమదన్ మోహన్ రెడ్డి, బోవిల్ల గోవర్ధన్ రెడ్డి, దున్నుతుల వంశీకృష్ణారెడ్డి, నరసింహులు, ముని, సంటయ్య, రామయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరిగా ఉంటుందని నెల్లూరు జిల్లా బ్రేక్ ఇన్స్పెక్టర్ బాలమురళీకృష్ణ,సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ యాలమకూరి హైమావతి పదవి విరమణ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బ్రేక్ ఇన్స్పెక్టర్ బాలమురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై తమను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి లో జన్మించి విద్యాభ్యాసం పూర్తి చేసి ఇక్కడే ఐసిడిఎస్ ఉద్యోగం పొంది తన తల్లి ఆయాగా, హైమావతి వర్కర్ గా పనిచేస్తూ కామన్ పరీక్షల్లో గ్రేడ్ వన్ సూపర్వైజర్ గా లక్కిరెడ్డిపల్లిలో కొనసాగి ఇక్కడే పదవి విరమణ పొందడం చాలా గొప్ప విషయం అన్నారు. చాగల గుట్టపల్లి లో తల్లి కూతుర్లు ఒకే సెంటర్లో పని చేశారని ఆయన అన్నారు. సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ హైమావతి ఐసిడిస్ ప్రాజెక్టులో 42 సంవత్సరాలు ప్రజలకు ఎన్నో సేవలు అందించిందని ఆమె కొనియాడారు. బిడ్డలను ఉన్నత చదువులు చదివించి గొప్ప ప్రయోజకులను చేసిందన్నారు. ఎంఈఓ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హైమావతి చిన్నతనంలోనే చాలా కష్టాలు పడి పిల్లలను గొప్ప చదువులు చదివించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ విజయభాస్కర్, హెల్త్ సూపర్వైజర్ రాజేంద్రప్రసాద్, దేవదాసు, జెడ్పీ బాలికల హెచ్ఎం రవణమ్మ ,డాక్టర్ భరత్ కుమార్ అంగన్వాడి సూపర్వైజర్లు సుజాతమ్మ దాద బి అరుణకుమారి సోనీ పద్మ రాణి ఐసిడిఎస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

వర్షాలకు రోడ్లంతా జలమయం..వాహనాలకు అవస్థలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : అర్ధరాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు రోడ్లంతా జలమయం కావడంతో గుంతలు మిత్రులు ఉన్న దారులకు వర్షపు నీరు చేరడం వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు మిట్టమానపల్లె, ఈశ్వరమ్మ గృహ వరకు అక్కడక్కడ సైడ్ గుంతలు వర్షపు నీరు తో గుంతల్లో ఎదురుగా వచ్చే వాహనదారులు సైడ్ దింపుకోవాలన్న అవస్థలు తప్పడం లేదని కంప చెట్లు కూడా రోడ్లకు ఇరువైపు అడ్డంగా రావడం మల్లెపల్లె బ్రహ్మంగారిమఠం వెళ్లే రూట్లో కూడా ఇదే పరిస్థితి వేర్పడడం బద్వేల్ నంది పల్లెవరకు హాస్టల్ తప్పడం లేదన్నారు గ్రామాలలోనే ప్రధాన రహదారులకు వెళ్లేదారిలు కూడా ఇదే పరిస్థితి ఏర్పడినయని చౌదరి వారి పల్లె గొడ్ల వీడు పబ్బుల వీడు తోట్లపల్లె పలుగురోళ్లపల్లె కొన్ని గ్రామాలలో మెటల్ రోడ్డు ఉండడంతో వాహందారుల అవస్థలు పడుతున్నారని మఠం ఆటో స్టాండ్ వద్ద నీరు నిలవడం వచ్చేవారికి పోయేవారికి వాహనాలు స్పీడ్ గా నీరంతా ప్రజలపై అవస్థలు పడుతున్నారని మల్లెపల్లి రోడ్డు మీసేవ సమీపంలో నీరు రోడ్డుపై నిలవడం వాహనాలు టూ వీలర్స్ వాహనాలు వెళ్లాలన్న కొంత ఇబ్బందులు పడుతున్నారు గతంలో ఆర్ అండ్ బిఅధికారులు పరిశీలన చేసి రోడ్డు పూర్తయిన ఈ సమస్యను పరిష్కరించకపోవడంలో విఫల మయ్యారన్నారు ఇక్కడ నీరు నిలువ ఉండడం నిత్యం రాక పోకలు జరుగుతుంటాయని భారీ వాహనాలు వెళ్లడంతో నీరు ప్రజ లపై కూడా పడుతూ ప్రజ అవస్థలు తప్పడం లేదని అధికారులు ఇప్పటికైనా స్పందించి నీటిని నిలువ లేకుండా చూడాలని అక్కడ నివాసం ఉంటున్న నివాసులు నీటిని తొలగించే అలా అని అటువాహంగారులు ప్రజలు కోరుతున్నారు.

సిఎం చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం

విశాలాంధ్ర - సుండుపల్లి : సెప్టెంబర్ 1వ తేది ఆదివారం కావడంతో పెన్షన్ తీసుకుంటున్న లబ్దిదారులకు ఇబ్బందులు లేకుండా ముందుగానే ఆగస్టు 31వ తేది పం పిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని కూటమి నేతలు తెలిపారు. శనివారం ఆగస్టు 31వ తేది నెలలో ఆఖరి రోజు పెన్షన్లు పంపిణీ చేసేలా సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ప్రకారం మండల వ్యాప్తంగా వందలాది మందికి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు పెన్సన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరు హర్షంవ్యక్తం చేస్తున్నారని కూటమి నేతలు తెలిపారు. 14 గ్రామ పంచాయతీల్లో అన్ని గ్రామాలలో అధికారులు,పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అట్లూరులో సామాజిక పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-అట్లూరు: ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీని శనివారం ఉదయం ఆరు గంటల నుంచే ప్రారంభించారు. అట్లూరుమండల పరిధిలోని అట్లూరు క్రాస్ రోడ్ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్ , నాయకులు ఈశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. రేపు ఆదివారం సెలవుదినం కావడంతో ఒక్కరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును సచివాలయం సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్, చంద్రిక, సచివాలయం మహిళా పోలీస్ విజయ లచే పంపిణీ చేపించారు. ఆగస్టు నెలలో రెండు సార్లు ఫించన్లు పంపిణీ చేయడం ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని వారు కొనియాడారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పింఛన్లుపంపిణీ చేయడంతో వృద్ధులు ,వికలాంగులు, వితంతువులు హర్షం వ్యక్తం చేశారు

పింఛన్‌లు ఇంటి వద్దనే పంపిణీ ..ఎంపీడీవో వెంగముని రెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని గ్రామాల వారీగా ఇంటింటికి వెళ్లి అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసాపింఛన్లు సచివాలయం సిబ్బంది తెల్లవారు జామున 5:00 నుండి భరోసా పెన్షన్ పంపిణీ చేశామని ఎంపీడీవో వెంగమునిరెడ్డి తెలిపారు . మండల పంచాయతీల్లో అన్ని గ్రామాల వారిగా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశామన్నారు. అందులో భాగంగానే మల్లెపల్లి పంచాయతీలో చెంచయ్య గారి పల్లె గ్రామంలో వివిధ రకాల ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి తో కలిసి పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు మండలంలో (5035) పింఛన్లను సచివాలయం సిబ్బంది కార్యదర్శులతో పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా అధికారులు అనుమతితో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను బ్రహ్మంగారి మఠం మండలం పరిధిలోని 14 సచివాలయాలు ఉన్న గ్రామాల వారీగా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారన్నారు. ఈ కార్య క్రమంలో సచివాలయం కార్యదర్శి, టీడీపీ కార్యకర్తలు పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ విజయవంతం:ఎమ్మెల్యే మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దారులకు 31వ తేదీనే మధ్యాహ్నం వరకు 90% విజయవంతంగా పూర్తి చేశారని ఆదివారం ఎమ్మెల్యే మాధవిరెడ్డి వీడియోలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్ పంపిణీలో అధికారులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కూటమి కార్యకర్తలు పంపిణీ చేయడం సంతోషదగ్గ విషయమన్నారు. 1వ తేదీ ఆదివారం కావడంతో పెన్షన్ దారులకు అందించాల్సిన పెన్షన్‌ను శనివారమే అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల గుర్తింపు తక్షణం రద్దు చేయాలి :ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు శేషాద్రి ఇంజనీరింగ్ కళాశాల గుర్తింపును తక్షణం రద్దు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి సి బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు.శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులు వసతి గృహం బాత్రూంలోకి వెళ్లాలంటే భయంతో వణికి పోతున్నారన్నారు.బాలికలపై రోజురోజుకీ ఘాతుకాలు పెరిగిపోతున్నాయన్నారు.దీంతో చదువుకునే పరిస్థితులు లేకుండా పోతున్నాయన్నారు. నిర్లక్ష్యంగా కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కళాశాలలో

ప్రతి విద్యార్థి ఫోన్లలో డేటా చెక్ చేసి వీడియోలు బయటికి వెళ్లకుండా సైబర్ క్రైమ్ పోలీసులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందుతులను కఠినంగా శిక్షించకపోతే ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఏలూరు ప్రసాద్, మండల అధ్యక్షులు నవదీప్, ఉపాధ్యక్షులు లోకేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల నాయకులు వీరేష్,పవన్ తేజ, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

జోస్ అలుక్కాస్ లో రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరం లో 32 మంది స్వచ్ఛందంగా రక్తదానం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి సర్వజన బోధన ఆసుపత్రి యొక్క రక్తనిధి కేంద్రం హెల్పింగ్ మైండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో జోస్ అలుక్కాస్ 60వ వార్షికోత్సవం లో భాగంగా రక్తదాన శిబిరం.) నిర్వహించారు. రక్తదాన శిబిరంలో 32 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని,ప్రతి ఒక్కరు రక్తదాతలు అయ్యేలా తమ సంస్థ కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జోస్ అలుక్కాస్ పి.ఆర్. ఓ రంజిత్ కుమార్ మాట్లాడుతూ వ్యాపార రంగంతో పాటు ప్రతి ఏటా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నేడు రక్తదాన శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. రక్తనిధి కేంద్రం మెడికల్ ఆఫీసర్ భార్గవ్ మాట్లాడుతూ శుభకార్యాలు, వేడుకలు సమయంలో రక్తదాన శిబిరం నిర్వహించడం వలన రక్తం కొరత ఉండదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోస్ అలుక్కాస్ మేనేజర్ అలెక్స్,పి.ఆర్. ఓ రంజిత్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ సంతోష్,అకౌంట్ మేనేజర్ జీను, రక్తనిధి సిబ్బంది సునీత,శేఖర్ ,జోస్ అలుక్కాస్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు పెంచన్ పంపిణి

విశాలాంధ్ర -గుర్రంకొండ: అవ్వ తాతలకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు ఫించన్ ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒక్కరోజు ముందే ఫించన్ లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు పీలేరు ఎంఎల్ఏ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గుర్రంకొండ పంచాయతీ తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు,నల్లారి అభిమానులతో కలసి పించన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ మాజీ ఎంపిటీసీ ఏజస్ అహ్మద్ నక్క సతీష్ జగదీష్ ఎల్లుట్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య బద్దంగా పాలనందిస్తాం

మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష

విశాలాంధ్ర-రామసముద్రం: తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన అందిస్తుందని మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష తెలిపారు శనివారం ఆయన మండలంలో విస్తృతంగా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు గత ప్రభుత్వం అప్పులు చేసి ఖజానా ఖాళీ చేసిందని చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కష్ట కాలంలోనూ పించను 4000 రూపాయలు అందిస్తున్నారని లబ్ధిదారులకు తెలిపారు. ప్రతి పంచాయతీలోనూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చునని తెలిపారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చిన్ను కొండూరు నారాయణరెడ్డి కృష్ణంరాజు యాదవ్ స్థానికం రాజేష్ మాజీ జెడ్పిటిసి శివశంకర్ రాజశ్రీ మెడికల్స్ పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి మహేష్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి రూపేష్ రెడ్డి రమేష్ రెడ్డి హనుమంత్ రెడ్డి రెడ్డప్ప రెడ్డి వాల్మీకి వీధి వెంకటరమణ బాలాజీ నాగరాజ వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు

అక్రమ కట్టడాలు తొలగించాలి

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణానికి ప్రధానమైన డ్రైనేజీ కాలువ రామేశ్వరం నుండి కొత్తపల్లి వరకు ఉన్నదని, గత ప్రభుత్వ పాలకులు వార్డ్ కౌన్సిలర్లు రామేశ్వరం నుండి 25వ వార్డు మట్టి మసీదు వరకు కాలువ పూడికను తీసి కొత్తగా ఇరువైపులా గోడను నిర్మించాలని మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ప్రస్తుతం మట్టిమసీద్ నుండి 25వ వార్డు, 27వ సచివాలయం వరకు దాదాపు 400మీటర్లు ఇరువైపులా అక్రమ కట్టడాలు కట్టిఉన్నారని, కావున మీరు అక్కడికి వచ్చి పరిశీలించి ఆ కాలువ పూడికను తీసి అక్రమ కట్టడాలు తొలగించి కాల్వకు ఇరువైపులా గోడలు కట్టాలని కోరారు. పట్టణంలో తేలికపాటి వర్షం వచ్చినా ఆ డ్రైనేజీ నీరు అంతా నివసించే ఇళ్లలోకి ప్రవేశించడం ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆ మురికి నీరు వచ్చినా ఎటుపోవడానికి దారి లేక చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రజలు అనారోగ్యానికి డెంగ్యూ, మలేరియా వంటి అంటు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని, కావున మీరు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు :ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అసాంఘిక కార్యక్రమాలు ఎవరు చేసిన వదిలిపెట్టవద్దు అని, మన ప్రభుత్వం వచ్చిందని విర్రవీగితే కుదరదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో క్రికెట్ బెట్టింగ్, మట్కా, పేకాట ఇతర ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు ఎవరు నిర్వహించిన ఉపేక్షించేది లేదని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ఏమైనా చేసుకుందామంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరు న్యాయబద్ధంగానే పనులు చేసుకోవాలి, అక్రమ మార్గాలను అన్వేషిస్తే ఒప్పుకునేది లేదని పేర్కొన్నారు. ప్రొద్దుటూరులో ఎవరు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వదిలిపెట్టొద్దని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చాం అన్నారు. ఇటీవల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎన్‌వీఆర్ఆర్ పేరుతో పట్టుబడ్డ ఇసుక టిప్పర్లు తమకు సంబంధించినవి కావని, ఆ టిప్పర్లు కమలాపురం ప్రాంతానికి చెందిన వ్యక్తులవి అని తెలిపారు. అవినీతికి పాల్పడే ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోత్సహించరని, అలాంటి వారిని గట్టిగా హెచ్చరించారని, తాను కూడ ఎలాంటి అవినీతికి పాల్పడను, ప్రోత్సహించనని తెలిపారు. మానవ జీవితం ఎంతో ఉత్తమమైనదని, ఈ జీవితం మంచి పనులు చేయడానికే వినియోగిస్తాను అని తెలిపారు.

పుస్తకావిష్కరణ



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణ ప్రముఖ సాహితీవేత్త అవధాన పద్యకవి కీర్తిశేషులు రాజన్న కవి అల్లుడైన ఎం.ప్రభాకర్ కవి రచయిత, కళా ప్రియుడు ఈయన రచించిన రాగం దానం పల్లవి పుస్తకం ఆవిష్కరణ శనివారం నాడు విజయవాడలోని హోటల్ ఇన్ ఇలాపురం నందు ప్రముఖ రచయిత అశోక్ సుద్దాలతేజ చేతులమీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, కవులు, కళాకారులు, రచయితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయిత అశోక్ సుద్దాల తేజ మాట్లాడుతూ ఇలాంటి పుస్తకాలు ఈ సమాజానికి, యువతరానికి చాలా అవసరం అని, ముఖ్యంగా సంగీత ప్రియులకు, కళాకారులకు, గాయకులకు మరింత ఉపయోగపడుతుందని, భావితరాలకు మన సంప్రదాయ సంగీతాన్ని, సాహిత్యాన్ని కనుమరుగు అయిపోకుండా నేటి యువతరానికి కాబోయే తరానికి అందరికి ఉపయోగపడుతుందని అని అన్నారు. ఇలాంటి మంచి పుస్తకాన్ని రచించిన మిత్రులు ప్రభాకర్‌కు అభినందనలు తెలుపుతూ రాబోయే రోజుల్లో ఇలాంటి పుస్తకాలు మరిన్ని రాయాలని కోరుతూ ఆయనకు అభినందనలు తెలిపారు. పుస్తక రచయిత మాట్లాడుతూ ఒక కళాకారుడిగా ఒక సాహితీవేత్తగా రచయితగా నా వంతు నేను కృషి చేస్తూ రాబోయే భావితరాల వారికి నేటి సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

రెడ్డివారి పల్లి నందు రాములవారి గుడిలోకి

ఎస్సీలకు ఆలయ ప్రవేశం కల్పించాలి : బాస్

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు మండలం రెడ్డివారి పల్లి నందు రాములవారి గుడిలోకి ఎస్సీలను రానివ్వకుండా రానివ్వ కుండా అగ్రవర్ణాల వారు అడ్డుకుంటున్నారని భారతీయ అంబేడ్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు సివిల్ రైట్స్ డే లో ధ్వజం ఎత్తారు. అసలు దళితులు అంటేనే అంత అలుసునా అని అధికారులకు నిలదీశారు. వివక్షత లేకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు.శనివారం వేపులబైలు పంచాయతీ, రెడ్డివారి పల్లి నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఎస్సీ ,ఎస్టీ ప్రజలతోపాటు గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో సివిల్ రైట్స్ డే నీ మండల తహసిల్దార్ భీమేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తహసిల్దార్ భీమేశ్వరరావు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసు మేరకు ప్రతి నెల చివరి తేదీన సివిల్ రైట్స్ డే నిర్వహించి ఎస్సీ, ఎస్టీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి గ్రామంలో ఉన్న అసమానతలను, వివక్షతను తొలగించాలన్న ఉద్దేశంతో నేడు ఈ ప్రాంతంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. భారతీయ అంబేడ్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ రెడ్డివారి పల్లి నందు రాములవారి గుడిలోకి ఎస్సీలను రానివ్వకుండా అగ్రవర్ణాల వారు అడ్డుకుంటున్నారని ఎస్సీ ప్రజలకు ఆలయ ప్రవేశం కల్పించాలన్నారు.

అజంతా మిట్ట వద్ద జరుగుతున్న

అక్రమ కట్టడాలను నిలిపివేయాలి:మాలమహానాడు

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పట్టణం శరవేగంగా అభివృద్ధి పదంలో పరుగులు పెడుతున్న నేపథ్యంలో పట్టణం అక్రమ కట్టడాలకు అడ్డగా మారడంతో కనుమరు గవుతున్న పంచాయతీ మురుగునీటి కాలువలు మరియు భూ కబ్జాలకు కాదేది అనర్హం అన్న రీతిలో పంచాయతీ మరుగుదొడ్ల స్థలాలు కబ్జా చేయడంపై పీలేరు పంచాయతీ కార్యనిర్వాహణ అధికారి వై. గురు మోహన్ కు మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల వినతిపత్రం సమర్పించగాపంచాయతీ కార్యనిర్వాహణా అధికారి పండిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తెలిపి త్వరగతిన చర్యలు చేపడతామనితెలిపారు ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల మాట్లాడుతూ పీలేరు పట్టణం ఎల్.బి.యస్. రోడ్డు నుంచి లక్ష్మీపురం, అజంతా టాకీస్, పటేల్ వీధి, సుందరరాజుల వీధి, ఎర్రమ రెడ్డి గుట్ట, ప్రాంతాలకు వెళ్ళు దారిని ఆక్రమించి అక్రమ కట్టడాల నిర్మాణాల వల్ల నిత్యం రద్దీగా ఉండే దారిని ఆక్రమించి ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్మించడం జరిగింది. రోడ్డు ఆక్రమణకు గురై అక్రమ కట్టడాలకు నిలయంగా మారిన నేపథ్యంలో పంచాయతీ మురుగునీటి కాలువలు సైతం కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది గతంలో పీలేరు పంచాయతీ వారు ప్రాంతాలవారీగా (ఎర్రమరెడ్డి గుట్ట,బండ్లవంక, ప్రకాశం రోడ్డు,కుటువ కాలువ వీధి,చిన్న మసీదు వీధి, ఎన్టీఆర్ నగర్)ఇలా ఎన్నో ప్రాంతాలలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించారు కాలక్రమేనా పట్టణం అభివృద్ధి చెందడంతో ఆయా ప్రాంతాల ప్రజలు మరుగుదొడ్లు వినియోగించకపోవడంతో అవి శిథిలావస్థకు చేరగా భూకబ్జాలకు నిలయమైన పట్టణంలో మరుగుదొడ్ల స్థలాలను సైతం కబ్జా చేసి లక్షల విలువ గల పంచాయతీ స్థలాలు కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి కావున తమరు క్షేత్రస్థాయిలో పట్టణం నందు ప్రతి వీధిలోని మురుగునీటి కాలువల పరిస్థితిని మరియు కబ్జాకు గురైన పంచాయతీ మరుగుదొడ్ల స్థలాలను పరిశీలించి విచారించి పంచాయతీ ఆస్తులను కాపాడాలని కోరగా ఈ సందర్భంగా పంచాయతీ కార్యనిర్వాహణ అధికారి వై. గురు మోహన్ స్పందిస్తూ సమస్యలను పై అధికారులకు తెలిపి త్వరితగతిన చర్యలు చేపడతామని తెలిపారని అన్నారు

సంక్షేమ పాలనలో ముఖ్యమంత్రిది నూతన అధ్యాయం

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సంక్షేమ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబుది నూతన అధ్యాయం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లె పంచాయతీ అమృతనగర్-1, 2, ఖాదర్‌బాద్ పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే వరద పంపిణీ చేశారు. 1వ తేదిన ఆదివారం సెలవు దినం కావడంతో ఒక రోజు ముందే పింఛన్ల పంపిణీ చేయాలన్న విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అన్నారు. పేదరికం లేని సమాజమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టౌన్‌బ్యాంక్ చైర్మెన్ బొగ్గుల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీట్స్‌లో అతిథి ఉపన్యాసం

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి మరియు బెంగళూరులోని యాక్సెంచర్ కంపెనీలో డేటా ఇంజనీర్ అసోసియేట్‌గా పనిచేస్తున్న టి. మధు మిథన్ పాల్గొన్నారు. ఆధునిక వ్యాపార పరిష్కారాల కోసం గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రభావితం చేయడం పై ఈ అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గూగుల్ క్లౌడ్ బీఐ, డేటా అనలిటిక్స్ మరియు డేటాబేస్ సొల్యూషన్‌ల సూట్‌ను అందిస్తుంది అని, ఇవి రిపోర్ట్‌లను ఆటోమేట్ చేస్తాయి అని, ట్రెండ్‌లను గుర్తించవచ్చు అని అన్నారు. క్లౌడ్ స్టోరేజ్, క్లౌడ్ డెస్క్‌టాప్‌లు మరియు క్లౌడ్ సర్వర్‌లు వంటివి కొన్ని పరిష్కారాలు. క్లౌడ్ సర్వర్ వర్చువలైజేషన్ మీద ఆధారపడి ఉంటుంది అని, విద్యార్థులు ఈ విషయాలను తెలుసుకోవాలన్నారు. వర్చువల్ మెషీన్‌ల లైవ్ మైగ్రేషన్ అనేది ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో లేని ఒక ముఖ్య లక్షణం. వశ్యత, నియంత్రణ, భద్రత, అభివృద్ధి మరియు మెరుగుదలల విషయానికి వస్తే, క్లౌడ్ హోస్టింగ్ ఇతర ప్లాట్‌ఫారమ్‌ల కంటే మెరుగైనది అని అన్నారు. కార్యక్రమం లో విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం ముగ్గురి అరెస్ట్ -ఎస్సై

విశాలాంధ్ర-పీలేరు:-కర్ణాటక మద్యంతో పాటు ముగ్గురిని అరెస్టు చేసినట్లు పీలేరు అర్బన్ ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహస్య సమాచారం మేరకు తమ సిబ్బందితో పీలేరు మండలంలోని దొడ్డిపల్లి పంచాయతీ దొడ్డిపల్లి, ఆకుల వారి పల్లి, మదనపల్లి రోడ్డులోని ఇండస్ట్రియల్ మొదలైన ప్రాంతాలలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై మద్యమ అక్రమ సారాయి నిలువలు ఉన్న వాటిపై గస్తీని ముమ్మరం చేశామని తెలిపారు. శనివారం మదనపల్లె నుండి పీలేరు వైపు వస్తున్నా ఒక కారు పోలీసు వాహనాన్ని చూసి అతి వేగంగా నడపడాన్ని గమనించి తాము తమ వాహనం ద్వారా వారిని వెంబడించగా కుమ్మరిపల్లి వైపు కారును ఆపి అందులోని డ్రైవర్ పారిపోయాడని మిగిలిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అందులో కర్ణాటక కు చెందిన 23 మద్యం బాటిల్లు దాదాపు 7వేల రూపాయలు విలువ ఉంటుందని తెలిపారు. పట్టుబడ్డ గణేష్ కుమార్ పై ఇదివరలో మద్యం అక్రమ రవాణా కేసులో మొలకలచెరువు, కొత్తకోట పోలీస్ స్టేషన్ నందు కేసులు ఉన్నాయని తెలిపారు. పారిపోయిన కార్ డ్రైవర్ నాగరాజా మదనపల్లె పట్టణంలోని యం యం సి వెనక ఉన్నా ఇంటిలో మరియు బికెపల్లి నందు ఓ ఇంటిలో అంగళ్లునందు ఒక ఇంట్లో మొత్తం మూడు ఇండ్లలో రాత్రిపూట దొంగతనాలు చేసి ఉన్న కేసులు ఉన్నాయని తెలిపారు. పట్టు బడ్డ నిందితులను అరెస్ట్ చేసి రిమాండు కు పంపడమైనదని ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- టిడిపి నాయకులు నాగూర్ వలి వెల్లడి

విశాలాంధ్ర-మదనపల్లె: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుపేదల పక్షపాతి అని టిడిపి నాయకులు నాగూర్ వలి (షోఆషీనా) స్పష్టం చేశారు. శనివారం 14వ వార్డు పరిధిలోని లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను నేరుగా ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని, దీంతో వారి ఆనందానికి అవధులు లేవన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా నిరుపేదల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం పరితపిస్తున్నారని కొనియాడారు. ముందుముందు నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే జహ ప్రజారంజక పాలన అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

పదవి విరమణ పొందిన ఉమామహేశ్వర్

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలంలోని రామాపురం గ్రామ పంచాయతీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల డి ఉమామహేశ్వర్ ఎన్ టి ఎస్ టీచర్ పదవి విరమణ ఉమామహేశ్వర్ గారు 1998 డీఎస్సీ ద్వారా సెలెక్ట్ అయ్యి కాంట్రాక్ట్ టీచర్ మినిమం టైం స్కేల్ కింద కలకడ మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కోటగుడిబండ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తర్వాత కౌన్సిలింగ్ లో జూన్ 2024 లో గుర్రంకొండ మండలంలోని రామపురం ప్రాథమిక పాఠశాల నందు చేరి ఆగస్టు 31 పదవీ విరమణ పొందినారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేంద్రబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉమామహేశ్వర మంచి రానిచ్చారని విద్యార్థులకు విద్యాబుద్ధులలో నేర్పించడంలో మంచి ప్రజ్ఞాశాలి అని తెలిపారు అనంతరం పూలమాలవేసి శాలువతో సత్కరించారు.

సామాజిక పింఛన్ల పంపిణీలో ఏపీ దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లి : సామాజిక పెన్షన్ల పంపిణీ లో ఏపి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. శనివారం నియోజక వర్గంలో సెప్టెంబర్ నెలకు సంబంధించి ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం మదనపల్లి రూరల్ పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సాయంత్రం వరకు వివిధ ప్రదేశాల్లో జరిగిన పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మదనపల్లి రూరల్ నందు ఎంపిడిఓ భాను ప్రసాద్ తో పాటు స్థానిక టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, మదనపల్లి టౌన్ లో మునిసిపల్ కమీషనర్ ప్రమీల, తహసీల్దార్ ఖాజాబీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సకాలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసి ఆయా కుటుంబాలకు భరోసాను కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ విధానం భారతదేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్, షంషీర్, నాగూర్ వలి, నాదెళ్ల శివ, 34వ వార్డ్ ఇంచార్జ్ బొమ్మిశెట్టి పురుషోత్తం, కోళ్లబైలు ఇంచార్జ్ ఆర్.శ్రీనివాసులు నాయుడు, 35 వార్డు మాజీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు, ఎర్రబెల్లి వెంకటరమణ రెడ్డి, తులసి రామకృష్ణ, మోడెం సిద్దప్ప, రామిశెట్టి నీలకంఠ, రామిశెట్టి కృష్ణ (కమలామ్రి), తమ్మిశెట్టి రామకృష్ణ, బండి నాగరాజ, రెడ్డి రాయల్స్, వేల్పుల వెంకటేష్, సురేష్, ఆది, చలపతి, ఇంతియాజ్, దుర్గప్రసాద్, వేమయ్య, సుధాకర్ మండల అధికారులుతోపాటు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు మరియు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన అందుబాటులో లేకున్నా ఆయన సోదరుడు చల్లా రవిశంకర్ యాదవ్ మరియు మిత్రులు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్వీటు కేసరి, ఫ్రై రైస్, దాల్చా, పెరుగన్నం, పచ్చడి దాదాపు 1000మందికి రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వృద్ధులు, యాచకులు పాల్గొన్న తమ సంతృప్తిని వ్యక్తంచేసి అన్నదాత చల్లా రాజగోపాల్‌ను ఆశీర్వదించారు.

మా భూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి దాడులు చేస్తున్నారు

- బాధితుడు టి.రజనీకాంత్ రెడ్డి ఆవేదన
- తాలూకా పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-మదనపల్లె : మా భూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి దాడులకు పాల్పడుతున్నారని రామిరెడ్డిగారి పల్లికి చెందిన టి.శ్రీరామ్ రెడ్డి కుమారుడు టి.రజనీకాంత్ రెడ్డి శనివారం తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం మేరకు వివరాలు. తమ గ్రామానికి చెందిన టి.నరసింహారెడ్డి కుమారుడు టి.హర్షవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి శనివారం తనకి ఫోన్ చేసి ఊరికి వీఆర్వో వచ్చాడని,వెంటనే రమ్మన్నాడని తెలిపాడు. తాను పల్లికి వెళ్లిన వెంటనే భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు చేయవద్దని వీఆర్వోకు చెబుతావా అంటూ తనపై దాడి చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో తాను 4.5 కుంటల భూమిని వారి వద్ద నుండి కొనుగోలు చేశానని, అందుకు అడ్వాన్స్ కింద రూ. 11.80 లక్షలు చెల్లించానన్నారు. అయితే సదరు భూమిని రిజిష్టర్ చేసి ఇవ్వకపోగా, తన భూమిలో జెసిబితో గాడి కొట్టారన్నారు. అంతేకాకుండా నీ అంతుచూస్తానని, చంపుతానని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని వాపోయాడు. సదరు వ్యక్తి నుండి తనకు ప్రాణహాని ఉందని, కావున రెవెన్యూ సిబ్బంది, పోలీసులు తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే రోజు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో శనివారం చారిత్రాత్మక రోజు అని 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి కుతుబుద్దీన్ అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు కూడ పెన్షనర్లకు పెన్షన్ ఒక్క రోజు ముందు ఇచ్చిన దాఖలాలు లేవని, అలాంటిది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలిపారు. అవ్వా, తాతల, వితంతువుల, బధిరుల అవసరాలను గమనించిన ముఖ్యమంత్రి 1వ తేదిన ఆదివారం కావడంతో పెన్షన్ దారులకు అందరికి ఒకరోజు ముందే పెన్షన్ అందించడంతో చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజని, తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ కూడ సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, అందుకే ప్రజలు చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని, చంద్రబాబు సంక్షేమ పాలనకు ఇది నిదర్శనం అన్నారు.

395 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రమణ మహర్షి హైస్కూల్ నందు సుమారు 395మంది పిల్లలందరికి కంటి పరీక్షలు చేయగా 19మంది పిల్లలకు దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించామని ఆఫ్తాల్మిక్ అధికారి కే.జె రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం నాడు మైదుకూరు రోడ్డులోని ఎస్‌కేవీఎస్ హైస్కూల్‌లో 149మంది పిల్లలను పరీక్షించగా 19మందికి దృష్టి లోపము ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇద్దరిని ఫండస్ పరీక్ష కోసం జిల్లా ఆసుపత్రికి వెళ్లమని చెప్పామని, మిగిలిన అందరికి త్వరలో కంటి అద్దాలు ఉచితంగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శోభారాణి, ఏఎన్ఎం జయలక్ష్మి, వెంకటలక్ష్మి, ఆశాలు శైలజ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లె: రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థి తీవ్రంగా గాయపడినట్లు ముదివేడు పోలీసులు తెలిపారు. ఎస్సై దిలీప్ కుమార్ కథనం మేరకు పెద్దమండెం ప్రేమనగర్ కు చెందిన డిగ్రీ విద్యార్థి కే.మౌలాలి(20) బైకులో సొంత పనిపై శనివారం మదనపల్లెకు బయలుదేరాడు. స్కూటర్ మార్గమధ్యం లోని కురబలకోట రైల్వే ప్లై ఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే ఓ గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొని వెళ్లి పోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధిత విద్యార్థిని స్థానికులు వెంటనే 108లో స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. ప్రథమ చికిత్సల అనంతరం కుటుంబ సభ్యులు అతన్ని మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

పోలీస్ 30యాక్ట్ అమలు

విశాలాంధ్ర-కొండాపురం: జమ్మలమడుగు ఇంచార్జ్ డీఎస్పీ భక్తవత్సలం ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేది నుండి 30వరకు పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంటుందని కొండాపురం సబ్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ కూడ అనుమతి లేకుండా ర్యాలీలు, నిరసనలు, ధర్నాలు, బాణాసంచా పేల్చడం వంటి పనులు చేయరాదని పేర్కొన్నారు. ఎవరైనా పోలీస్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు వైఎస్ షర్మిల జిల్లాకు రాక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేడు కడప జిల్లాకు రానున్నారు. ఈ మేరకు ఆమె పర్యటన వివరాలు.. సాయంత్రం 4 గంటలకు కడప ఎయిర్పోర్ట్ చేరుకొని రోడ్డు మార్గాన ఇడుపులపాయ చేరుకుంటారు. 2 వ తేది ఉదయం 8 గంటలకు వైఎస్ఆర్‌కి ఘన నివాళులు అర్పించనున్నారు. అనంతరం 2, 3వ తేదీలలో కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని పార్టీ నేత మధు రెడ్డి తెలిపారు.

కిటకిటలాడిన గండి క్షేత్రం- పోటెత్తిన భక్తజన సందోహం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం పేట మండలం ఆరేళ్ల మడక పంచాయతీ పరిధిలో వెలసిన గండి క్షేత్రం శనివారం భక్తజన సందోహంతో కిక్కిరిసింది. శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి రావడంతో గండి క్షేత్రం జనసంద్రమైంది. యేటా శ్రావణమాసం వీరాంజనేయ స్వామికి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఇప్పటికి నాలుగు శనివారాలు పూర్తయ్యాయి. నాలుగో శనివారం కావడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల మధ్య తోపులాటలు జరగకుండా ట్రిబుల్ ఐటీ వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందించారు. అలాగే ఈవో వెంకటసుబ్బయ్య అర్చకులు కేసరి స్వామిలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో మూడో శనివారం విజయంగా ముగిసింది.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-వేంపల్లి: తెలుగు మాతృభాషా దినోత్సవ జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని బీ.ఎస్ .సి ద్వితియ సంవత్సరం చదువుతున్న కల్పన వకృత్వ పోటీలలో ప్రతిభ కనబరచి స్థానం సాధించిందని కళాశాల తెలుగు శాఖ విభాగాధిపతి డాక్టర్ నాగలక్ష్మిదేవి తెలిపారు. ఈ సందర్భంగా తొలి తెలుగు శాసనం వెలసిన యర్రగుంట్ల మండలం కలమల్ల గ్రామంలో గురువారం జరిగిన మాతృభాషా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతులమీదుగా ప్రసంశా పత్రం,బహుమతి అందు కోవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ చెరసాల యోగాంజనే యులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కల్పనను అభినందించారు.

విసి కృష్ణారెడ్డిని తొలగించేందుకు ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించాలి

వైవియులో తరగతులు బహిష్కరణ..ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆందోళన

విశాలాంధ్ర-కడప రూరల్ : లైంగిక వేధింపులకు పాల్పడిన వైవియూ ఇన్చార్జి విసి కె కృష్ణారెడ్డిని తొలగించే వరకు పోరాటం ఆగదని అనైతికులకు ఉన్నత పదవులు కట్టబెట్టవద్దని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్,అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి జి.వలరాజు, జిల్లా అధ్యక్షులు కె శివశంకర్ డిమాండ్ చేశారు. శనివారం విసి కృష్ణారెడ్డిని తొలగించాలని వైవీయూలో తరగతులు బహిష్కరణ చేశారు. ఇంచార్జ్ విసి కృష్ణారెడ్డి రిజిస్ట్రార్, సెక్యూరిటీ అధికారులతో పోరాటాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ప్రశాంతంగా తరగతులు బహిష్కరణ చేపట్టారు విసి కృష్ణారెడ్డి విద్యార్థులను, అధ్యాపకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ విశ్వవిద్యాలయం లో రిజిస్టార్ గా ఉన్నప్పుడు వైవియూ ప్రిన్సిపాల్ గా ఉన్నప్పుడు లైంగిక వేధింపులకు, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అవినీతి ఆరోపణలపై ఏసీబీ విచారణ కూడా చేపట్టిందన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కాల్ రికార్డు ఆడియోలు ఉన్నాయని ఆడియోపై ఫోరెన్సిక్ ల్యాబ్‌లో పరీక్షలు జరిపించాలన్నారు. కృష్ణారెడ్డి లైంగిక వేధింపులు అనైతిక కార్యకలాపాల వలన ఎంతోమంది జీవితాలు కుటుంబాలు కూడా చిన్నాభిన్నమయ్యాయన్నారు. అటువంటి అసాంఘిక అనైతిక కార్యకలాపాలకు పాల్పడిన కే కృష్ణారెడ్డికి ఇన్చార్జి విసి పదవి కట్టబెట్టటం క్షమించరాని నేరమన్నారు. గత ప్రభుత్వంలోని వైసీపీకి వీర విధేయుడుగా ఉండి మంత్రులతో బంధుత్వం ఉండడం వలన కృష్ణారెడ్డి చేసిన అరాచకాలు అన్ని క్షమించి వదిలేసిందన్నారు. ఈ ప్రభుత్వంలో జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి ద్వారా పదవి వచ్చినట్టు కృష్ణారెడ్డి ప్రచారం చేసుకుంటున్నాడని అటువంటి వారికి పదవు కట్టబెట్టడం వలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. గత నెల రోజులుగా కృష్ణారెడ్డిని తొలగించాలని ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వంకు చీమకుట్టినట్టు కూడా లేదన్నారు ప్రభుత్వ పెద్దల అండదండలు తనకు ఉన్నాయంటూ కృష్ణారెడ్డి విర్రవీగి పోతున్నాడని ఇటువంటివారు విశ్వవిద్యాలయాలలో ఉన్నత పదవులలో ఉండటం విశ్వవిద్యాలయాలు భ్రష్టు పట్టిపోతాయన్నారు. ప్రిన్సిపాల్‌గా అతను లైంగిక వేధింపులకు పాల్పడిన తర్వాత మరో రెండు మూడు సంఘటనలు ఇలాంటివి జరిగాయన్నారు ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు చేపట్టి ఉంటే ఆ సంఘటనలు జరిగేవి కాదన్నారు. ఇప్పుడు విసి పదవిలో ఉంటే ఇంకా ఇలాంటి సంఘటనలు ఎన్ని జరుగుతాయో అని విద్యార్థులు ఉద్యోగులు భయాందోళనలకు గురవుతున్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో బంధుత్వం ఉందని ఎవరు ఎన్ని చేసినా నా పదవి తొలగించలేరని చెప్పుకుంటూ తిరుగుతున్నాడన్నారు. ఇప్పటికే దేశంలో మహిళలపై హత్యలు అత్యాచారాలు లైంగిక వేధింపులు విపరీతంగా పెరిగిపోతున్నాయని జాతీయ నేర గణాంకాల సంస్థ ప్రకటించిందని ఇలాంటివారు ఉన్నత పదవులలో ఉంటే అవి పెరుగుతూనే ఉంటాయి తప్ప తగ్గవన్నారు. కృష్ణారెడ్డి నీ తొలగించే వరకు పోరాటం ఆగదని పూర్వ విద్యార్థులు విద్యార్థి సంఘాలు అన్ని కలుపుకొని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్ర,అరుణ్, తేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎం

మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : నాయి బ్రాహ్మణులకు 2024 ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం దేవాలయంలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ చేతి వృత్తిదారులకు కనీస వేతనం రూ. 25000 పెంచుతూ, దేవాలయ ఆలయం కమిటీలో బోర్డు లో ఒక కమిటీ సభ్యుడిగా నాయి బ్రాహ్మణులను నియమించాలని నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. బీసీలకు కార్పొరేషన్ చైర్మన్లు పెట్టి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా పూర్తిగా బీసీలకు అన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయి బ్రాహ్మణ కడప పార్లమెంటు అధ్యక్షులు గజ్జల గోవిందు, జమ్మలమడుగు నాయి బ్రాహ్మణ కమిటీ సభ్యులు దేవగుడి సుబ్బరాయుడు, నరసయ్య, కలవటాల చక్రపాణి,రెడ్డి బిర్రు సంతోష్ భాను సుభహాన్,ఈశ్వర్ నాయక్ పార్థసారథి మధు, పాల్గొన్నారు.

వేంపల్లెలో గండిక్షేత్రం వెళ్లే భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో గండిక్షేత్రం వెళ్లే భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకుని కుప్పాలపల్లి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం అన్నదాన కార్యక్రమం కొనసాగించారు. ఏటా గండికి వెళ్లే భక్తులకు అన్నదానం చేయడం పరిపాటి. ఈ క్రమంలో వేంపల్లె నుంచి గండిక్షేత్రం వెళ్లే క్రాస్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవే మార్గం.. సేవే ధ్యేయం.. స్ప్రెడ్ స్మైల్స్ చారిటబుల్ ట్రస్ట్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సమాజంలో బాధ్యతగల పౌరు లుగా తమ వంతు తాము వీలై నంత సేవ చేయాలని స్ప్రెడ్ స్మైల్స్ కో ఫౌండర్ తన్మైసాయ్ అన్నారు. స్ప్రెడ్ స్మైల్స్ చారి టబుల్ ట్రస్ట్, జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో 86 పిల్లలకి నూతన టీ షర్టుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాలం లో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు వచ్చి సేవే మార్గం సేవే ధ్యేయంగా తమకు వీలైనంత సమాజ సేవ చేయాలనే ఉద్దేశ్యంతో తమ వంతు సహకారం అందించిన నవ్య, జైన్, నవీన్, చరిత, సుప్రియ, నందిని, సాగర్, నంధా కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు రావాలని అలా ప్రతి ఒక్కరు సేవకై నడుం బిగించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ అయినా ఆయేషా, కాశి తదితరులు పాల్గొన్నారు.

4న మండల సమావేశం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఈ నెల 4వ తేదీన 10.30 గంటలకు ఒంటిమిట్ట మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రెడ్డయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు హాజరుకావాలని కోరారు .

బాల్య వివాహ చట్టం ఉల్లంఘనపై కేసు నమోదు

ఏడుగురు ముద్దాయిలు అరెస్ట్

విశాలాంధ్ర-గాలివీడు: బాల్య వివాహ చట్టం ఉల్లంఘన కేసులో 7 గురిపై కేసు నమోదు చేసి ముద్దాయిలని అరెస్ట్ చేసినట్లు ఎస్సై పి.రామకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం మేరకు గాలివీడు మండలంలోని చీమలచేరువుపల్లి గ్రామం రెడ్డివారి పల్లెకు చెందిన మైనర్ బాలికను తల్లిదండ్రులు వారి బంధువుల ప్రోద్బలంతో ఆగస్టు 22 న వివాహం జరిపించారు. ఇదే విషయమై ఐసీడీఎస్ సూపర్వైజర్ ఫిర్యాదు మేరకు బాల్యవివాహం నేర చట్టం క్రింద కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం పెళ్లి కుమారుడు,వారి తల్లిదండ్రులు, బంధువులపై కేసు నమోదు చేసి ఆగస్ట్ 31 న ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వివాహం చేసిన వారు, సహకరించిన వారిపైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పింఛన్ దారుల ఆనందమే మా ఆనందం: ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వే కోడూరు: ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ పంపిణీ చేసే సమయంలో ఫింఛన్ దారుల కళ్లలో ఆనందాన్ని చూడడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 31 శనివారం ఉదయాన్నే కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులతో కలసి వర్షాన్ని కూడ లెక్కచేయకుండా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, డయాలసిస్ పేషంట్లకు ఫించన్ అందజేసి వారిలో సంతోషాన్ని నింపారు. నియోజకవర్గంలోని 5 మండ లాలు రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు మండలాలలో కూటమి నాయకులు, అధికారులు ఫించన్ పంపిణీ చేశారు.

ఎమ్మెల్యేతో పాటు ఎంపిడిఓ జాషువా, నార్జాల హేమరాజ్,బత్తిన ఆనంద్ యాదవ్, పోతురాజు నవీన్,లాల్ భాష, ముక్కా వరలక్ష్మి ,సాయివికాస్ రెడ్డి,బత్తిన వేణు గోపాల్ రెడ్డి, పొన్నాటి వాసుదేవరెడ్డి, కట్టా గుండయ్యనాయుడు, యామల సిద్దేశ్వర,ఇఒ వివి ప్రసాద్ రావు, ఎస్ఏ ముప్పాల సుధీర్ కుమార్ రాజు, జెఏ హర్షవీణ, పోతురాజు సుమన్, మారెళ్ళ రామకృష్ణ, ఎఎన్ఎం సుధామణి, జి.మణి దీప్తికుమార్, షేక్ యాస్మిన్, రేష్మ, కొప్పరపు అరవింద్,ఎంపిడిఓలు, సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసి తదితరులు ఫించన్లు పంపిణీ చేశారు.